అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి

'గుడ్ మార్నింగ్ మణికొండ – ప్రజాభిప్రాయ సేకరణ'లో బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

మణికొండ, మే 10 : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో అపరిష్కృత సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలంటూ పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదని కాలనీ ప్రజలు మండిపడుతున్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గుడ్ మార్నింగ్ మణికొండ – ప్రజాభిప్రాయ సేకరణ' కార్యక్రమంలో కాలనీల ప్రజలు పలు సమస్యలను నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా తాగునీటి సరఫరా, లో వోల్టేజ్, వీధి కుక్కల బెడద లాంటి అంశాలపై నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. నెక్నాంపూర్ గ్రామ పరిధిలోని అల్కాపూర్ రోడ్డు 1, 2 పరిసర ప్రాంత ప్రజలతో మమేకమై వారు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

- లో వోల్టేజ్ కారణంగా విద్యుత్ సరఫరాతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఫలితంగా ఇంట్లో ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలు పాడై పోతున్నాయని వాపోయారు. ఇదే విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదని మండిపడ్డారు.
- అసలే ఎండాకాలం అందులో మంచినీటి సరఫరాలో తీవ్ర జాప్యం చేస్తున్నదని జల మండలి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.
- వీధి కుక్కల బెడద తీవ్రంగా ఎదుర్కొంటున్నామని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.
- వీధులు శుభ్రపరచడం నామ మాత్రంగా కొనసాగిస్తున్నారని స్థానికులు వాపోయారు.

సంబంధిత ప్రభుత్వ అధికారులు సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు గుట్టమీది నరేందర్, షేక్ ఆరిఫ్ మహమ్మద్, ఏర్పుల శ్రీకాంత్, యాలాల కిరణ్, సుమనళిని, బొడ్డు శ్రీధర్ రమణమూర్తిలు పాల్గొన్నారు.

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ టౌన్‌షిప్ రోడ్డు నంబర్ 1, 2 లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

మైనర్లు వాహనాలు నడుపొద్దు

వాహనాలు నడుపుతున్న మైనర్లకు అవగాహన కల్పిస్తున్న ఖాజామియా

ఎర్రగడ్డ, మే 10: ఎస్సార్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు బోరబండలో శనివారం మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్సై ఖాజామియా సిబ్బందితో స్థానిక బస్ టెర్మినల్ తో పాటు వివిధ కూడళ్లలో ఈ డ్రైవ్‌ను నిర్వహించారు. ఇందులో భాగంగా వాహనాలు నడుపుతున్న పలువురు మైనర్లకు అవగాహన కల్పించారు. అందులో పలు వాహనాలకు సంబంధించి పత్రాలు లేకపోవటం గమనార్హం. వారందరికీ జరిమానా విధించి కేసులు నమోదు చేసినట్లు ఖాజా మియా తెలిపారు.

స్థానిక సమస్యలు పరిష్కరిస్తాం

అంబర్‌పేట, మే 10 : బాగ్‌అంబర్‌పేట డివిజన్ సాయిమధురానగర్‌లో రూ. 22 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను డివిజన్ కార్పొరేటర్ బి. పద్మా వెంకటరెడ్డితో కలిసి ఎమ్మె ల్యే కాలేరు వెంకటేశ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. బస్తీలో గత ఏడాది క్రితం డ్రైనేజీ పైప్ లైన్ పనులు పూర్తయిన తర్వాత తాత్కాలిక మరమ్మతులు చేసి ప్యాచ్‌వర్క్ పనులు చేయకుండా వదిలేయడంతో బస్తీవాసులు నిత్యం ఇబ్బందులకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చొరవ తీసుకొని నూతన రోడ్డు నిర్మాణానికి రూ.22 లక్షలు మంజూరు చేయించారు. అట్టి పనులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్తీ ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గత కొన్ని నెలలుగా బస్తీలో డ్రైనేజీ ఓవర్‌ఫ్లో సమస్య తలెత్తుతుందన్నారు. ప్రతి రోజూ ఉదయం మురుగునీరు నిలుస్తుందని దీంతో బస్తీవాసులు, వాహనదారులు ప్రయాణం సాగించడానికి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అలాగే బతుకమ్మకుంట నుంచి తిలక్‌నగర్ చౌరస్తా వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రధానంగా డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో కలిసి సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు. ఇంకా ఏవైనే సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

హిమాయత్‌నగర్ , మే 10: రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యతని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (టీటీఐ) ఇన్ స్పెక్టర్ నాగుల అశోక్ అన్నారు. శనివారం హిమాయత్ నగర్‌లోని అటేనాస్ ప్రైటర్నిటీ నేషనల్ ఏవియేషన్ అకాడమీ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి నిబంధనలు పాటించడంతో ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. ట్రిబుల్ రైడింగ్, అతివేగం, సిగ్నల్ జంపింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలను డ్రైవింగ్ చేయడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారికి జరి మానాతో పాటు జైలు శిక్షను విధించే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు ఉన్న పలు సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో అకాడమీ సీఈఓ అబ్దుల్ రెహమాన్, డైరెక్టర్ వసీమా, సెంటర్ హెడ్ సురే ఖ, టీటీఐ సిబ్బంది అయాన్, కృష్ణ పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్‌లో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ నాగుల అశోక్

సంఘీభావం: తెలంగాణ సమరయోధ సంఘం సమావేశంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. సంఘం కన్వీనర్ సత్యనారాయణ రెడ్డి, ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గొల్లపల్లి దయానంద్, ప్రధాన కార్యదర్శి బీన్ దయాల్, ఎం. సూర్యనారయణ, పోకల కిరణ్ తదితరులు పహల్గాంలో ఉగ్రదాడిని ఖండిస్తూ,పాక్‌తో జరిగిన యుద్ధంలో అమరుడైన మురళీనాయక్‌కు నివాళులర్పించారు.–ఖైరతాబాద్

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

కాటేదాన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

మైలార్‌దేవ్‌పల్లి, మే 10: కార్మికుల సమస్యల పరిష్కారానికి అందరూ ముందుండి ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఉందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ అన్నారు. కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో స్థానిక సీఐటీయూ నాయకులు, కార్మికులతో జిల్లా కమిటీ సభ్యులు జాజాల రుద్రకుమార్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందన్నారు. ఫలితంగా ఎనిమిది గంటల పని విధానం పోయి 12 గంటలకు పెరిగిందన్నారు. వలస కార్మికుల శ్రమను కంపెనీ యాజమాన్యాలు దోచుకుంటున్నారన్నారు. దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర కార్మిక సంఘాలు, బ్యాంకు ఫెడరేషన్లు అందరూ ఏకమై దేశవ్యాప్త సమ్మెను చేస్తున్నారని అన్నారు. ఈ దేశంలో సంపాదన సృష్టించేది కార్మికులే అని కానీ కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి కార్మికులకు నష్టం చేస్తున్నారన్నారు. మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు డి.జగదీష్, జిల్లా సహాయ కార్యదర్శులు అల్లి దేవేందర్, వీరయ్య, సునీత, స్వప్న, జిల్లా కమిటీ సభ్యులు ఎల్లయ్య, ఈ.నర్సింహ, టి.నర్సింహ, ఎల్లేష్, బుగ్గ రాములు, ప్రవీణ్, పెంటయ్య, ఎల్లయ్య, రాములు, బుట్టి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల రాజ్యాధికారం పీవీరావు లక్ష్యం

హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో పీవీ రావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పబ్బతి శ్రీకృష్ణ

హిమాయత్ నగర్ ,మే10: అణిచివేత, కుల వివక్షతకు గురవుతున్న అణగారిన వర్గాలు ఐక్యతతో ముందుకు సాగి రాజ్యాధికారం సాధించడమే పీవీరావు అంతిమ లక్ష్యమని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ అన్నారు. మాల మహానాడు వ్యవస్థాపకుడు పీవీరావు జయంతి సందర్భంగా శనివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో పీవీ రావు చిత్ర పటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి ప్రయోజనాల కోసం ఉన్నత ఉద్యోగాన్ని వదిలి తన ప్రాణా లను సైతం లెక్క చేయకుండా పోరాటాలు చేసి అసువులు బాసిన గొప్ప వ్యక్తి పీవీ రావు అని కొనియాడారు. ఎన్నికల సమయంలో బహుజనులను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకుంటున్నారే తప్ప వారి సంక్షేమం కోసం కృషి చేయడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు తాలుక రాజేష్, నేతలు తలారి సురేష్, వీరన్న, శంకర్, శ్రీనివాస్,రవి పాల్గొన్నారు.

అందాల పోటీలను విరమించుకోవాలి

కేపీహెచ్‌బీ కాలనీ, మే 10: హైదరాబాద్ నగరం లో నిర్వహిస్తున్న అం దాల పోటీని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మె ల్యే మాధవరం కృష్ణారావు కోరా రు. దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యం లో అం దాల పో టీలు నిర్వహించడం సరికాదని దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో ఎందరో సైనికులు ఆశువులు బాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరులైన సైనిక కుటుంబాలకు మేము ఉన్నామని ధైర్యాన్ని కల్పించే సంకల్పం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరా రు. అందాల పోటీలు నిర్వహించడంపై కాకుండా యుద్ధ పరిస్థితులను అన్వేషించుకుని ముందుకు వెళ్లాలని ప్రభుత్వానికి సూచించారు.

వైద్య విద్యకు ప్రాధాన్యం

వ్యవసాయ యూనివర్సిటీ : వైద్య విద్యకు దేశంలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని మీరందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని, తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాల చీఫ్ ఆఫ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రొఫెసర్ శ్రీనాథ్‌రెడ్డి డాక్టర్ జలాలయం బిల్డన్ తఫేసెలు అన్నారు. శనివారం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ హైదరాబాద్ మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ 2022-24 బ్యాచ్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రదానోత్సవం (కాన్వకేషన్) జరిగింది. ఉత్తీర్ణులైన 24 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేశారు, డిస్టింగ్విష్డ్ ప్రొఫెసర్, ఫౌండర్ ప్రెసిడెంట్ , పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా సి. శ్రీనివాస రాజు చైర్మన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, హైదరాబాద్ ప్రొఫెసర్ అనిల్ కౌల్ , డైరెక్టర్ – ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అధికారులు హాజరయ్యారు.

నర్కూడలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నర్కూడ అమ్మపల్లి వద్ద క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న నీరటి రాజుముదిరాజ్

శంషాబాద్ రూరల్, మే 10 : శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలోని అమ్మపల్లి దేవాలయం వద్ద శనివారం యువకుల కోసం నిర్వహిస్తున్న నర్కూడ ప్రీమియర్ క్రికెట్ లీగ్ పోటీలను స్థానిక నాయకుడు నీరటి రాజు ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని వివరించారు. వేసవిలో ఇలాంటి ఆటల పోటీలలో పాల్గొని ఉత్సాహంగా ఉండాలని యువతకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ శ్రీనివాస్, నీరటి అశోక్, విశ్వనాథం, నిర్వాహకుడు కే రక్షిత్‌గౌడ్,కే సాయినాథ్‌గౌడ్ వెంకటేశ్‌యాదవ్,మల్లేష్‌గౌడ్,ప్రకాష్‌చారి, శ్రీకాంత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత.. ముగ్గురు నిందితుల అరెస్ట్

21 కిలోల గంజాయి స్వాధీనం

వెంగళరావునగర్, మే 10 : గట్టు చప్పుడు కాకుండా గంజాయి విక్రయిస్తున్న వ్యక్తితో పాటు మరో ఇద్దరు కొనుగోలుదారులను అరెస్ట్ చేసిన ఎస్. ఆర్. నగర్ పోలీసులు వీరి వద్ద నుంచి 21 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని శనివారం రిమాండ్ కు తరలించారు. ఇందుకు సంబంధించి ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రలోని పార్లీ, బర్కత్ నగర్ కు చెందిన అమ్జద్ షేక్ (38) మధ్య ప్రదేశ్‌కు చెందిన నాన్సింగ్ పవార్, మధన్ సింగ్ పవార్ల వద్ద గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్ తో పాటు తెలంగాణ లోని వివిధ ప్రాంతాల్లో గంజాయిని తెచ్చి విక్రయిస్తుంటాడు. శనివారం ఉదయం బల్కంపేట్ బీజేఆర్ నగర్ శ్మశాన వాటిక వద్ద పెద్ద మొత్తంలో గంజాయిని డెలివరీ చేయడానికి వస్తున్నాడని విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్. ఆర్ నగర్ పోలీసులతో కలిసి వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు మఫ్టీలో వెళ్లి అమ్జద్ షేక్ తో పాటు మూసాపేటకు చెందిన గల్లీ రవి (27) కె. భరత్(28) ఆటో డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని సోదాలు నిర్వహించగా,, అమ్జద్ షేక్ వద్ద 21 కిలోల ఎండు గంజాయి లభించింది. దీంతో ఈ ముగ్గురి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

కాగా అమ్జద్ షేక్ గతంలో తన మామతో కలిసి గంజాయి విక్రయిస్తుండేవాడు అతని మామ చనిపోవడంతో ఆర్డర్ ఉంటే తానే స్వయంగా గంజాయితో వచ్చి విక్రయిస్తున్నాడు. ఇతని పై హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలో 12 గంజాయి కేసులు నమోదు అయినట్లు ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు.

తప్పుడు ప్రచారం చేస్తే..

సహించేది లేదు

హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్ లో జవాన్ల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నేతలు

హిమాయత్ నగర్,మే10: దేశభక్తి ముసుగులో మతోన్మాద శక్తులు దళితులను వేధింపులకు గురి చేయడం, దాడులకు పాల్పడితే సహించేది లేదని ఎన్ఏపీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్, వీసీకే పార్టీ రాష్ట్ర నేత తెలంగాణ శ్యామ్, దళిత్ లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడీ సుదర్శన్ హెచ్చరించారు. శనివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్ లో దేశ రక్షణలో వీర మరణం పొందిన జవాన్లు మురళీ నాయక్, సచిన్ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాతవాహన విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత సోషల్ మీడియాలో పెట్టిన పోస్టును వెనక్కి తీసుకుంటున్నానని చెప్పినప్పటికీ ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలు దేశభక్తి ముసుగులో ఆమెపై తప్పుడు ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మని తెలిపారు. ఈ సమావేశంలో డీఎల్ఎఫ్ రాష్ట్ర నాయకురాలు ఎం.ఇందిర, టీయూజేఏసీ నేతలు బి. రాజు, బి. అంజన్న తదితరులు పాల్గొన్నారు.

25న ప్రత్యేక సంగీత విభావరి

అంబర్ పేట, మే 10 : శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్యాత్మిక ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో బాసర శ్రీ జ్ఞానసరస్వ తి దేవాలయ సమీపంలో గల శివ యోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమములో కోటి పార్థివలింగస్థూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర మాసోత్సవాన్ని పురస్కరించుకొని మే 25న ప్రత్యేక పూజా కార్యక్రమాలు, సంగీత విభావరి, నృత్య నీరాజనం నిర్వహించనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మలా అంబికానాశర్మ సంధ్య దంపతులు తెలిపినారు. ఆసక్తి గల భరతనాట్యం, కూచిపూడి నాట్య గురువులు , సంగీత విధ్వాంసులు (తమ పిల్లలు, విద్యార్థుల) చేత సంగీత విభావరి, నృత్య ప్రదర్శన చేయించ దలచినచో 994833203 2లో సంప్రదించి మే 13 లోపు పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఎలాంటి ఫీజులు లేవని, ఉచితంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అంబికానాథ శర్మ తెలిపారు.

అధికారులకు..కనిపిస్తలేవా..!

శంషాబాద్ మున్సిపాలిటీలో.. అక్రమ నిర్మాణాలు

పట్టించుకోని అధికారులు

శంషాబాద్ మున్సిపాలిటీలో జీవో నంబర్ 111 అమలులో ఉండడంతో ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని నిబంధనలు ఉన్నా వాటిని తుంగలో తొక్కి పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపడుతున్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వెండికొండ సిద్దేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే దారిలో బాలాజీ వెంచర్‌లో భారీగా నిర్మాణాలు చేపడుతున్నారు.దీంతో పాటు తొండుపల్లి రెవెన్యూ పరిధిలో పదుల సంఖ్యలో నిర్మాణాలు చేపడుతున్నారు. వాటిపై చర్యలు తీసుకోవాల్సిన శంషాబాద్ మున్సిపాలిటీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడంతో అక్రమ నిర్మాణాదారులు వారికి ఇష్టం వచ్చినట్లుగా నిర్మాణాలు చేపడుతున్నారు. వారం రోజుల క్రితం శంషాబాద్ కూరగాయల మార్కెట్ సమీపంలో ఓ భవనం నిర్మాణం దశలో ఉండగా అక్రమ నిర్మాణామని కూల్చివేసిన అధికారులు శంషాబాద్ మున్సిపాలిటీలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

మున్సిపల్ అధికారులను వివరణ కోరగా తాము ఎలాంటి అనుమతి ఇవ్వలేదు. జీవో నంబర్ 111 అమలులో ఉండడంతో నిర్మాణాలకు అనుమతులు ఉండవని వివరించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు తెలిపారు.– శంషాబాద్ రూరల్, మే 10

వీర జవాన్ల త్యాగం చాలా గొప్పది

కాటేదాన్‌లో నిరసన ర్యాలీ చేపడుతున్న సీఐటీయూ నాయకులు

మణికొండ, మే 10 : భారత్ – పాకిస్థాన్ మధ్య జరుగుతున్న ఉగ్రవాద నిర్మూలనపై చేస్తున్న యుద్ధం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్న భారత వీర సైనికులకు సంఘీభావంగా శనివారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ది సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహించారు. సిటిజన్ కౌన్సిల్ ప్రతినిధి బొమ్మ ఉపేంద్ర నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీ జై భారత్ జై సైనిక్, మొదట దేశం తర్వాతే మనందరం అందరి మాట దేశం ఐక్యత లక్ష్యం అంటూ నినాదాలతో హోరెత్తించారు.ఈ సందర్భంగా ది సిటిజన్ కౌన్సిల్ ప్రతినిధి బొమ్మ ఉపేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ భారత సైనికులు కంటిమీద కునుకు లేకుండా శత్రు దేశాలతో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచితమైన పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ్ల, ది సిటిజన్ కౌన్సిల్ ప్రతినిధులు అందే లక్ష్మణరావు, రాష్ట్ర బీసీ సంఘం మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి కీర్తి లతా గౌడ్, కౌన్సిల్ సభ్యులు ఆరీఫ్, బీఆర్ఎస్ నాయకులు గుట్టమీద నరేందర్, వివిధ కాలనీలో ప్రతినిధులు పాల్గొన్నారు.

భారత సైనికులకు సంఘీభావ ర్యాలీ

మైలార్‌దేవ్‌పల్లి: దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్ల త్యాగం చాలా గొప్పదని రాష్ట్ర సీఐటీయూ ఉపాధ్యక్షులు భూపాల్, సహాయ కార్యదర్శి కూరపాటి రమేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం.చంద్రమోహన్‌లు అన్నారు. కాటేదాన్‌లో సీఐటీయూ నాయకులు జాజాల రుద్రకుమార్ అధ్యక్షతన వీర జవాన్లకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డి.జగదీష్, జిల్లా సహాయ కార్యదర్శులు అల్లి దేవేందర్, వీరయ్య, స్వప్న, సునీత, జిల్లా కమిటీ సభ్యులు ఎల్లేష్, నర్సింహ, ఎల్లయ్య, పెంటయ్య, రాములు, బాలరాజు పాల్గొన్నారు.

మురళీనాయక్‌కు ఘన నివాళి

శంషాబాద్ రూరల్: భారతదేశ ముద్దుబిడ్డ మురళీనాయక్ సేవలు చిరస్థాయిలో నిలిచిపోతాయని శంషాబాద్ పట్టణ నాయకులు తెలిపారు. శంషాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మురళీనాయక్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండిగోపాల్,మాజీ కౌన్సిలర్లు అజెయ్, మేకల వెంకటేశ్, నాయకులు కొన్నమొల్ల శ్రీనివాస్, చక్రధర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, బొబ్బిలి శేఖర్, ఉమామహేశ్వర్,సునీల్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, రాచమల్ల రమేష్, కుమ్మరి మహేష్‌బాబు,నర్సింహయాదవ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

మణికొండ మున్సిపాలిటీలో ది సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో భారత సైనికులకు సంఘీభావ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఇండియా–పాకిస్థాన్ పోరులో అమరుడైన మురళీనాయక్‌కు క్యాండిల్స్ వెలిగించి నివాళులర్పిస్తున్న శంషాబాద్ నాయకులు

ప్రజల సమస్యలు తీరుస్తాం

మెహిదీపట్నం, మే 10 : ప్రజల సమస్యలు తీర్చివారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని కార్వాన్ నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. శనివారం నానల్‌నగర్ డివిజన్ ఖాదర్బాగ్, అల్ హస్నాత్ కాలనీల పెద్దలు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. తమ కాలనీలలో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మెహిదీపట్నం: ప్రజలకు అంతర్గత రోడ్లను నిర్మించడానికి జీహెచ్ఎంసీ సర్కిల్ 13 ఇంజినీరింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కార్వాన్ నియోజకవర్గం నాన్నల్ నగర్ డివిజన్ లోని సాలార్జంగ్ కాలనీలో వీడీసీసీ రోడ్డు పనులను చేపట్టారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT : KARIMNAGAR
ARB No. M/KA 829 of 2024

Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam ...Disputant
AND
KOSARI RAJESH & Others ...Opponents

NOTICE

To,
O-3 KANDIKATLA DINESH,
S/o. MARKENDEYA
Qr.No. T-14, Prasad Barrack
Vyasnagar, Manchirevula,
Gandipet
Rangareddy Dist.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money.In the Past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **30-05-2025** for your appearance.On that day you have to appear in person at 10.30 a.m. before The Deputy Registrar Referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR, KARIMNAGAR.**